వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 04 జనవరి 2025

## నేటినుంచి మదనపల్లెలో క్రికెట్ టోర్నమెంటు

**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**

మదనపల్లెలోని బిటి కళాశాల మైదానంలో సుకుమార్ మోమోరియల్ టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు మదనపల్లె టమోటా మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ 4న శనివారం నుంచి 9వ తేది వరకు క్రికెట్ టోర్నమెంటు జరుగుతుందన్నారు. కీశే.సుకుమార్ జ్ఞాపకార్థంగా ఈ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంటులో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతి రూ.50వేలు ఇవ్వడం జరుగుతుందతన్నారు. ఇప్పటికే 25జట్లు టోర్నమెంటులో ఆడేందుకు నమోదు చేసుకొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎస్ఎంబి అల్తాఫ్, ఎస్ఎంబి బాబ్‌జాన్, వృద్విరాజ్, అఖిల్, బాషా, మసూర్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో
## మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి పర్యటన

**కురబలకోట, జనవరి 3 ప్రభాతవార్త :**

ఏపి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మద్యాహ్నా భోజన పథకంలో భాగంగా తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువులో జూనియర్ కళాశాలలో మద్యాహ్నా భోజన కార్యక్రమంలో శనివారం ఉదయం 10.30గంటలకు రవాణాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు వైజి.సురేంద్రయాదవ్ తెలిపారు. మంత్రి పర్యటన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, టిడిపి కోఆర్డినేటర్ మల్లికార్జుననాయుడులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



## ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని
# పక్కాగా అమలు చేయండి

**జిల్లా, జనవరి 03 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతన ఇసుక పాలసీ,ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక లభ్యత, పట్టా లాండ్స్,సెమీ మెకానిస్ట్ ఇసుక రీచ్లు వంటి అంశాలపై అమరావతి నుండి గనులు భూగర్భ శాఖ కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టం, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, గనులు భూగర్భ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గనుల భూగర్భ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఉచిత ఇసుక పాలసీని మరింత మెరుగుపరచాలని కలెక్టర్లను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాలలో ఉచిత ఇసుక పాలసీ పై ఆన్లైన్ రిజిస్ట్రేషన్, శాండ్ పోర్టల్ బుకింగ్ యాప్ పై అవగాహన పెంచాలన్నారు. సెమీ మెకనైజ్డ్ రీచ్ సమస్యలను పరిష్కరించి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రజల నుండి ఉచిత ఇసుక పాలసీపై ఫీడ్ బ్యాక్‌లను సేకరించాలన్నారు. ఇసుక క్వాలిటీ విషయంలో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పట్టా ల్యాండ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మాన్యువల్ రీచల్ దగ్గర ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలన్నారు. ఆయా జిల్లాలలో ఇసుక ధరలను కలెక్టర్‌లు పర్యవేక్షించాలని సూచించారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు



లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచల అనుమతులకు సంబంధించి ఎలాంటి అంశాలు పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు, పొల్యూషన్ బోర్డ్ అధికారులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ సేవలు మరువలేనివి

- ఉప్పలపాడును రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలిపారు
- మాజీ టీబీహెచ్ఎల్‌సీ ఛైర్మన్ ఎంబీ శ్రీనివాసులరెడ్డి



**జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు మండల పరిధిలోని ఆదర్శ గ్రామ పంచాయతీ ఉప్పలపాడు గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ ఆదర్శ గ్రామంగా నిలిపిన ఘనత రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్‌కు దక్కుతుందని మాజీ టీబీహెచ్ఎల్‌సీ ఛైర్మన్ మరియు ఉప్పలపాడు గ్రామ సీనియర్ నాయకులు ఎంబీ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పలపాడు గ్రామంలో విజయానంద్ పేరు పైన శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం, మారెమ్మ దేవాలయం, మరియు దస్తగిరి స్వామి దర్గా, చర్చీ నందు వివిధ ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించినట్లు తెలిపారు. లాగే ఆయన చిత్రపటాన్ని గ్రామంలో డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి విజయానంద్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 2015లో విజయానంద్ తమ గ్రామాన్ని దత్తత తీసుకొని తమ గ్రామ పెద్దలు మాయలూరి రామ మనోహర్‌రెడ్డితో కలిసి గ్రామంలో నీరు చెట్టు పథకం, ప్రతి ఇంటికి మరుగుదొడ్ల అభివృద్ధి, సిమెంటు రోడ్లు, గ్రావెల్ రోడ్లు, అంగన్‌వాడీ సెంటర్లు, వైద్య క్లినిక్ తదితర అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధి పరిచి 2019 ఫిబ్రవరి 19వ తేదీ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా తమ గ్రామానికి రాష్ట్రంలోనే ఉత్తమ ఆదర్శ గ్రామంగా అవార్డు అందజేశారని ఈ ఘనత ప్రభుత్వ సీఎస్ విజయానంద్‌కు దక్కుతుందని తమ గ్రామం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విజయానంద్ రాష్ట్రంలోని మరెన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా తమ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ పాల్గొని విజయానంద్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలోని సచివాలయం ప్రభుత్వాసుపత్రి తహసీల్దార్ కార్యాలయం వివిధ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటారు.

## నత్తనడకన ఆర్‌ఓబీ పనులు... దుమ్ముతో నిండుతున్న పీలేరు





**పీలేరు, జనవరి 03 ప్రభాతవార్త:**

పీలేరు పట్టణంలో జరుగుతున్న రైల్వే వంతెన పనులు నత్తనకడన సాగుతున్నాయి. పట్టణంలో పీలేరు-చిత్తూరు, పీలేరు-మదనపల్లె మార్గాల్లో రైల్వే ట్రాక్ వెళుతున్నాయి. ఇక్కడ రైలు రాకపోకసమయంలో రెండు గేట్లు ఒకే సమయంలో రైలు గేటు పడుతుండటంతో వందలాది వాహనాలు బారులు తీస్తున్నాయి. పీలేరు కేంద్రంగా బెంగుళూరు-విజయవాడ , చెన్నై-హైదరాబాదు జాతీయ రహదారులు వెలుతున్నాయి. ఈమార్గాల్లో భారీ వాణిజ్యవాహనాలు, కార్లు, బస్సులు వెళుతుంటాయి. ఈసమయంలో రైళ్ల రాకపోకలకు రైల్వేగేట్లు వేస్తుండటంతో వాహనాలు భారీ స్థాయిలో ఆగి వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఈసమస్యకు పరిష్కార మార్గంగా పీలేరు నుంచి చిత్తూరు- మదనపల్లె మార్గాలలో రైళ్ల రాకపోకలకు సౌకర్యంగా ట్రాఫిక్ సమస్యకు పరిష్కార మార్గంగా రైల్వే వంతెనలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మదనపల్లె మార్గంలోని రైల్వే వంతెనకు రూ.25కోట్లుతో నిర్మాణ పనులు ప్రారంభించారు. చిత్తూరు మార్గంలో రూ.26కోట్లతో పనులు ప్రారంభించారు. ఈపనులు రెండేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. వంతెనల నిర్మాణంలో భాగంగా రోడ్డు మ ద్యలో భారీ దిమ్మెలు ఏర్పాటుచేస్తున్నారు. బస్సుల రాకపోకలకు రోడ్డుకు ఇరువైపులా సన్నటి ఇరుకైన మార్గం ఏర్పాటుచేశారు. వందలాది వాహనాలు ఇరుకు రోడ్డులో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

**- దుమ్ముతో నిండుతున్న పీలేరు:**

రెండేళ్లుగా సాగుతున్న ఈఆర్‌ఓబీ వంతెనల పనుల కారణంగా పీలేరు పట్టణం దుమ్ముతో నిం డిపోతుంది. వాహనాల రాకపోకలసమయంలో దట్టమైన దుమ్ము లేస్తూ దుకాణదారులు ప్రజలు ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఫలితంగా శ్వాసకోస వ్యాధులకు గురికావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల, కళాశాలలు వదిలే సమయంలో విద్యార్థులు వెళుతుంటారు. వీరు దుమ్ము కారణంగా నడవలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈపనులు ఇలాగే ఆలస్యంగా కొనసాగితే దుమ్ముపీల్చి రోగాలు బారిన పడాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటితోపాటు రోడ్లు వెంట కాలువలు నిర్మాణం కోసం తవ్వుతూ అక్కడ పనులలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. సకాలంలో పనులు పూర్తిచేసి సమస్య పరిష్కారమార్గం చూపాలని ప్రజలు కోరు తున్నారు.

**- గడువులోపు పనులు పూర్తి:**

పీలేరు పట్టణంలో రైళ్ల రాకపోకలకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కార మార్గంగా నిర్మిస్తున్న ఆర్‌ఓబీలను గడువులోపల నిర్మాణాలు పూర్తిచేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈకారణంగా శరవేగంగా పనులు సాగుతున్నాయి. ఈపనులను జూలై 2025 నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. సకాలంలో పనులు పూర్తిచేయడానికి పూర్తి చేస్తాం. - **భవనాలశాఖ డీఈ , తిరుపతి**

## నవోదయ పాఠశాలలో నీటి ఎద్దడి పరిష్కారం



**మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :**

గత 30ఏళ్ళుగా నీటిసమస్యతో ఇబ్బందులు పడుతున్న నవోదయ పాఠశాల విద్యార్థులకు నీటిసమస్య పరిష్కారం అయ్యిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. నవోదయ పాఠశాలలో కొత్తగా డ్రిల్ చేసిన బోరు మోటార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పాఠశాలను సందర్శించినపుడు నీటిసమస్య ఉన్నట్లు తన దృష్టికి తెచ్చారన్నారు. దీంతో వెంటనే బోరు డ్రిల్ చేయించి మోటార్ అమర్చి విద్యార్థుల నీటిసమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. రూరల్ మండలంలో ఎక్కడ నీటిసమస్య ఉన్నా పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవోదయ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కౌన్సిలర్ గాంధీ, టిడిపి నాయకులు నాగయ్య, సురేంద్రరెడ్డి, నవీన్‌చౌదరి, విజయగౌడ, గురుమూర్తి, చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

**బద్వేలు, జనవరి 3 ప్రభాత వార్త**



ఈనెల 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బద్వేల్ బలిజ సేవా సంఘం నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక బలిజ సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు వైద్య సంఘం నాయకులు మాట్లాడుతూ బలిజ బంధువులు, హిందూ ధర్మ వాదులు ధర్మో రక్షతో రక్షక అనే నినాదంని హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం మన సనాతన ధర్మాన్ని పాటిస్తూ హైందవ శంఖారావానికి భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు పెరుగు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కొంకుల వెంకటరమణ, మాజీ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డివి, ఉపా ఉపాధ్యక్షులుకొర్రపాటి సురేంద్ర, మువ్వా నర్సింహులు, సాకి ఈశ్వరయ్య, చిన్ని సుబ్బారావు, దగ్ధం నాగార్జున గనుమంత రాజేష్, శ్రీనివాసులు పెద్ది సుధాకర్ పండుగాయల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.

**చిట్వేలి, జనవరి 3, ప్రభాత వార్త:**



సంఘసంస్కర్త, మహిళా తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం చిట్వేలి ఐసిడిఎస్1 లో ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ భారతీయ సమాజంలో గొప్ప మార్పులకు సావిత్రీబాయి పూలే పునాది వేశారని, మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించారన్నారు. అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు తన జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధరమ్మ, సురేఖ రాణి, అంగన్వాడీ వర్కర్ సుధామణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

**బద్వేల్ అర్బన్ జనవరి 03 ప్రభాతవార్త :**



పట్టణంలో సిద్దవటం రోడ్డు నందుగల పూలే సర్కిల్ వద్ద సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుక కార్యక్రమం ప్రజాసంఘాల ఆధ్వర్యాన ముందుగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహారులర్పించి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా అతి శూద్ర బాలికల కోసం పూణే లో జ్యోతిరావ్ స్థాపించిన పాఠశాలలో పనిచేయడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో తన భర్త వద్ద చదువు నేర్చుకొని ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఆధునిక భారతదేశం లోనే ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయినిగా పేరుగాంచిన స్త్రీ విద్యాదాత సావిత్రిభాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీలు విద్యావం తులై చైతన్యవంతులైతేనే అభివృద్ధి సాధ్యమని స్త్రీ విద్యకు పాటుపడిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూ లేని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మండల విద్యాశాఖ అధికారిణి డి.ప్రమీల దేవి,కౌన్సిలర్ హసన్,జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.వి.రమణ యాదవ్ ఆర్యవర్తక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వి సుబ్బారావు, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఛాంద్ బాష, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ సత్తార్,అన్వర్ బాష, సభ్యులు కె.బి రసూల్,ఖాజాగౌస్,సీనియర్ దళిత నాయకులు ఒ.యస్.వి ప్రసాద్,యం.పిచ్చయ్య, పి.వెంకటరమణ,పూలే ఆశయ సాధన కమిటీ నా యకులు జె.శింగరయ్య యాదవ్, రామసుబ్బయ్య, బి.సి బాలయ్య, వడ్డమాను వెంకటరమణ,బలిజ సంక్షేమ సంఘం నాయకులు బాలనరసింహులు,బాసికాల శీను,పెద్ది సుధాకర్,పట్టణ అభివృద్ధి కమిటీ కోశాధికారి పి.శ్రీనివాసుల్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు గనుమంతు రాజేష్,వెంకటసుబ్బయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఎర్రదొడ్డిపల్లెకు మరమ్మతులు

**కలికిరి, జనవరి 3, ప్రభాతవార్త:**

మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీ ఎర్రదొడ్డిపల్లె గ్రామం రోడ్డుకు స్థానిక సర్పంచ్ గంగయ్య పంచాయతీ అధికారులు ఎట్టకేలకు రోడ్డుకు ట్రాక్టర్లతో మట్టి తోలి గుంతలు పూడ్చి మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డులో గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండి రాకపోకలకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతుండేవారు. అధికారులకు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా స్పందించిన పాపాన పోలేదు. ఇటీవల వార్త మినీలో ఈ రోడ్డు సొగసు చూడతరమా శీర్షికన ప్రచురితం కావడంతో గంగయ్య అధికారులు స్పందించి ట్రాక్టర్లతో మట్టి తొలగించి గుంతలు పూడ్చారు. దీంతో సమస్య పరిష్కారమైంది.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తాం**

**పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇంచార్జి బి.టెక్ రవి**

**వేంపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**

వేంపల్లిను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని, గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నిటినీ పూర్తి చేయిస్తామని పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇంచార్జి బి.టెక్ రవి అన్నారు. వేంపల్లి లో శుక్రవారం అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన మొదలు పెట్టిన పనులు ఆగిపోయినట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి వేంపల్లి ప్రజలు దుమ్ము, ధూళి, గుంతలు కారణంగా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. నిలిచిపోయిన ప్రతి పనిని పూర్తి చేయిస్తామన్నారు. వేంపల్లి బస్టాండ్, అలిరెడ్డిపల్లి బ్రిడ్జిని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి చేత ప్రారంభించి ప్రయాణికుల ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా పరిశీలకుడు రఘునాథ రెడ్డి, మండల తెదేపా కన్వీనరు ముని రెడ్డి, జిలా ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్, జనసేన పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డాక్టర్ దాసరి రవి శంకర్, తెదేపా నాయకులు వేమా కుమార్, తెలంగాణా వలి, కృష్ణా రెడ్డి, మాభు షరీఫ్, భాస్కర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బాలస్వామి రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మిట్స్‌లో అశ్వ్-25 పోస్టర్ విడుదల



కురబలకోట, జనవరి 3 ప్రభాతవార్త :
కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆశ్వ్ 2025 జాతీయ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ వెబ్‌సైట్ ప్రమోషనల్ పోస్టర్‌ను కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ ఆవిష్కరించారు. ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఫెస్ట్‌లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్ కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 21, 22వ తేదీల్లో రెండురోజులు పాటు ఈ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. వెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని తెలిపారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కమాల్‌బాషా కోకన్వీనర్ ప్రదీప్ కుమార్ స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ జగన్‌మోహన్‌రెడ్డి, సుశాంత్, పవన్, వంశీధర్‌రెడ్డి, హారిక, హర్షితలు పాల్గొన్నారు.

## యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటీవ్స్ సమావేశం




మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :
పట్టణంలోని చైతన్య సర్వీస్ సొసైటి యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటీవ్ ఏపి చాప్టర్ క్లస్టర్‌వారిచే శుక్రవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షణ భారత సమన్వయకర్త డాక్టర్ అబ్రహం కరికం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హింస చెలరేగి పోతోందని దేశాల మద్య ప్రజల మద్య వైషనమ్యాలు నానాటికి పెరిగిపోతోందని అహింస, శాంతి కాముకత మంచి మార్గాలని అన్నారు. ఏపి సమన్వయకర్త వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతికోసం పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, బాల్యంనుంచి శాంతిపట్ల అవగాహన కల్పించడానికి కృషిచేస్తున్నామని తెలిపారు. చైతన్య సంస్థ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తమ సంస్థలో నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్.మునిరత్నం, హనుమంతప్ప, శ్రీనివాస, కవితారాణి, చిట్టిబాబు, ఫరీదా, మోహన్, శోభారాణి, ప్రసాద్, బి.సురేంద్ర తదితరులతో పాటూ పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు




కలికిరి, జనవరి 3, ప్రభాతవార్త:
కలికిరి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు నాలుగు రోడ్ల కూడలిలో ఆర్అండ్‌బీ మెయిన్ రోడ్డు గుంతలమయమైంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేసి టెండర్లను పిలవడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి మేడికుర్తి క్రాస్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ఆర్అండ్‌బీ రోడ్డులో గుంతలకు ప్యాచ్‌లు వేసి మరమ్మతులు చేపట్టారు. దీంతో సమస్య పరిష్కారం అయ్యింది. ఈ పనులు ఆర్ అండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

## మిద్దెపైనుంచి పడి వ్యక్తికి గాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త :
మిద్దెపై నుంచి పడి ఓ వ్యక్తి గాయపడిన సంఘటన శుక్రవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. వాల్మీకిపురం పట్టణంకు చెందిన రెడ్డిప్రసాద్ (55) మిద్దెపైన వున్న నీళ్లట్యాంకు చూడటానికి వెళ్లుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారీ పడిపోయాడు. ఈ ప్రమాదంలో రెడ్డిప్రసాద్ తలకు బలమైన గాయమైంది. గాయపడిన అతన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు పరిస్థితి విషమంగా వుందని తిరుపతికి రెఫర్ చేశారు.

## చంద్రబాబు పాలనలో పనిచేయడం పూర్వజన్మ సుకృతం



రైల్వే కోడూరు జనవరి 3 ప్రభాత వార్త:
రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజల సేవలలో నిరంతరం శ్రమించి పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు. తాను మొదటిసారిగా బాధ్యతలు చేపట్టిన తరుణంలో శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని బైనపల్లి లో పర్యటించగా అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పురాతన సమస్యల పట్ల వెంటనే పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సేవలో పనిచేయడం తాను చేసుకున్న పుణ్యకార్యమని ఎప్పటికీ ముఖ్యమంత్రికి మంత్రి నారా లోకేష్ కు రుణపడి ఉంటానని అన్నారు. రానున్న రోజుల్లో పథకాలు అన్నిటిని అమలు చేసేందుకు ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు.

## మున్సిపల్ కార్మికులకు 36 జీవో అమలు చేయాలి

రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త
మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 36 అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పురపాలక కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా 10 నుండి 20 సంవత్సరాల వరకు పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, చాలామంది కార్మికులు పిఎఫ్ జమ కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వి రమణ, ప్రసాద్, లక్ష్మిదేవి, ఎం. రమణ, యానాదయ్య, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



పుల్లంపేట: జనవరి 3 (ప్రభాతవార్త)
మండల పరిధిలోని ఎమ్మార్సీ నందు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మండల ఎస్ టి యు అధ్యక్షుడు హుస్సేన్ అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ స్త్రీ విద్య కొరకు కొరకు పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర కారణమన్నారు సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి బాలిక పాఠశాల స్థాపించి అనేకమంది స్త్రీలకు విద్య నేర్పించారన్నారు .అంతే కాకుండా సమాజంలో నెలకొన్న సాంఘిక దురాచారాలను మూఢనమ్మకాలను దూరం చేశారన్నారు. స్త్రీలు విద్యనిభ్యసిస్తేనే కుటుంబం సమాజం దేశం బాగుంటాయని వారు వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని సీనియర్ మహిళ ఉపాధ్యాయు నులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బుధరపు నరేంద్రనాథ్, జిల్లా కౌన్సిలర్ ఎం ప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు కార్యదర్శిలు హుస్సేన్, సిద్దయ్య ,ఆర్థిక కార్యదర్శి శివరాం ప్రసాద్, మండల ఎస్టియు నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని వారి పిన్నమ్మకు అప్పగింత




వాల్మీకిపురం, జనవరి 03 ప్రభాతవార్త :
పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు సమయంలో ఓ చిన్నారి ఏడుస్తూ ఒంటిరిగా దర్శనమిచ్చింది. ఆ సమయంలో ఆసుపత్రికి వచ్చే రోగులు చిన్నారిని గుర్తించి స్థానిక ఎస్సై పంద్రశేఖర్కు అప్పగించారు. పోలీసులు చిన్నారి నుంచి వివరాలు ఆరా తీశారు. నిమ్మనపల్లె మండలం తవళం గ్రామానికి చెందిన చిన్నారి రెడ్డిమోక్షిత అనే చిన్నారి శుక్రవారం ఉదయం బస్టాండులో తప్పి పోయి ఆసుపత్రి వద్దకు వచ్చిందని గుర్తించారు. అనంతరం పోలీసులు ఆరా తీసి దగ్గర గ్రామంలోని చిన్నారి పిన్నమ్మ సోనియాను పిలిపించి బిడ్డను సురిక్షతంగా అప్పగించారు. దీంతో చిన్నారి కథ సుఖాంతం అయ్యింది.

## ఐషర్ వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లెక్రిమ్, జనవరి 31 ప్రభాతవార్త.
ఐషర్ వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం సాయంత్రం మదనపల్లి మండలంలో జరిగింది. డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న చౌడప్ప కుమారుడు రెడ్డప్ప (60) స్థానికంగా ఓ సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్తుండగా, మార్గమధ్యంలోని పుంగనూరు బైపాస్ రోడ్డు వై జంక్షన్ సమీపంలో, కూరగాయల లోడుతో వెనకనుంచి వచ్చిన ఐషర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొని, అదుపుతప్పి రోడ్డు పక్కనే ఒరిగిపోయి బోల్తా పడింది. ప్రమాదంలో రెడ్డప్ప తీవ్రంగా గాయపడగా గమనించిన స్థానికులు స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. తాలూకా పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

బద్వేలు అర్బన్ జనవరి 03 ప్రభాత వార్త :



శుక్రవారం తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారెడ్డి అంబవరం సుబ్బారెడ్డి రాజుపాలెం నరసింహారెడ్డి సిరిగిరి పల్లె ముస్తఫా కంభం శివానందరెడ్డి షేక్ రఫీ దర్శి కేశవ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవో సీఐకి ఫిర్యాదు



వాల్మీకిపురం, జనవరి 03 ప్రభాతవార్త :
రూ.50 లక్షలు నగదు ఇవ్వాలని, లేక పోతే నిన్ను అరెస్ట్ చేస్తామని, తాము కర్ణాటకా పోలీసులమని నిత్యం వాట్సాప్ కాల్స్ చేస్తూ తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని స్థానిక మండల విద్యాధికారి వెంకటరత్నం శుక్రవారం స్థానిక సీఐ ప్రసాద్బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక నెంబరు నుంచి సైబర్ నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తున్నాయని, తక్షణమే రూ.50లక్షలు నగదు ఇవ్వకపోతే నిన్ను అరెస్ట్ చేసి బెంగళూరుక తీసుకెళ్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎంఈవో సీఐ వద్ద వాపోయాడు. ఇదంతా సైబర్ నేరగాళ్ల పనేనని, ధైర్యంగా ఉండాలంటూ ఎంఈవోకు సీఐ సూచించారు.

## ప్రహ్లాద కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



బద్వేల్ అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త
బద్వేలు పట్టణంలోని భావనారాయణ నగర్ లోని 26వ వార్డు మాజీ డీలర్ జింక ప్రహ్లాద పెద్ద కుమారుడు ప్రకాష్ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీ సీ.గోవిందరెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ప్రకాష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో గోవిందరెడ్డి తోపాటు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, పార్టీ నాయకులు పుత్తా శ్రీరాములు, నారాయణరెడ్డి (బాబు), చెన్న కృష్ణారెడ్డి, చెన్నరాయుడు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డీఆర్పీ పోస్టుకు ధరఖాస్తులు చేసుకోండి

వీరపునాయునిపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :
ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ గ్రౌండింగ్ చేయుట కొరకు మండలానికి ఒక డిఆర్పిని ఎంపిక చేయనున్నట్లు ఏపీవో భాగ్యమ్మ తెలిపాదు. డిగ్రీ పూర్తి చేసుకుని, ,కంప్యూటరు పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వీరపునాయుని పల్లి మండలం లోని వెలుగు కార్యాలయం నందు ఈ నెల 5వ తేదీ లోగా రిజిష్టర్ చేసుకోవాలని ఆమె కోరారు.

# మనుస్మృతి చట్టాలకు మంట పెట్టిన క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే





పీలేరు జనవరి 03 ప్రభాతవార్త :
మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి, ఆధునిక భారత మహిళ, తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ తెలిపారు. సవిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పీలేరు మండలం, ముదుపులవేముల పంచాయితీ, విద్యానగర్‌లో బాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి మహిళలతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు పల్లిపోగు హరినాథ, నాగేశ్వరరావు, ముల్లంగి గురవయ్య, మాల మహానాడు నాయకులు కె. గట్టప్ప, జెట్టి మల్లికార్జున, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలి

మహిళల అక్షరాస్యత సాధన కోసం పోరాడిన మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రభుత్వం ప్రకటించాలని బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పీలేరు పట్టణంలో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, మహిళల అక్షరాస్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన బలహీన వర్గాలకు చెందిన ఉక్కు మహిళ, తొలి మహిళ ఉపాధ్యాయురాలు, బాపూజీ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపతంతో పాటు మహిళ విద్య కోసం పాటు పడిన మరో మహిళా ఉద్యమకారిణి ఫాతిమా షేక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బలరాం (కన్నా), రామయ్య, లక్ష్మయ్య, చంద్రకళ, బీబీ జాన్, ప్రవీణ్, షణ్ముగం, రెడ్డి ఖాన్, రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఆమె ఖ్యాతి చిరస్మరణీయం

మహిళా విద్య ఉద్యమ నాయకురాలు సావిత్రిబాయి పూలే కృషి ఖ్యాతి చిరస్వానీయమని పీలేరు మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 194 వ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నటరాజన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళా క్రాంతి కిరణం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఆమె అందించిన స్ఫూర్తితోనే నేడు బాలికలు చదువుల్లో, మహిళలు వేర్వేరు రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టమోటా జ్యూస్ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలి

సంబేపల్లి జనవరి 3 ప్రభాతవార్త



మండల పరిధిలో టమోటా జ్యూస్ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్ది గాళ్ళ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి చిన్నమండెం మండలాలలో అత్యధికంగా టమోటా రైతులు గిట్టుబాటు ధర లేక పండిన పంటను నిలువ చేసుకోవడానికి వీలు లేని పరిస్థితుల్లో అధిక మంది రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పాలకులు మాత్రం ఎన్నికల సమయంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు తప్ప ఆచరణలో ఎక్కడా సాధ్యం కాలేదని అన్నారు ఇప్పటికైనా పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెనుకబడిన రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి చిన్నమండెం ప్రాంతంలో టమోటా జ్యూస్ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సంబేపల్లి మండల కార్యదర్శి జగన్ బాబు సహాయ కార్యదర్శి పి అంజి ఏ ఐ వై ఎఫ్ రాయచోటి ఏరియా కార్యదర్శి టీవీ సుదర్శన్ ఏఐఎఫ్ నాయకులు కె ఓబులేసు వి జగదీష్ ఎస్ హరి సంబేపల్లి మండల నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఉచిత వైద్య శిబిరం

పీలేరు జనవరి 03 ప్రభాతవార్త :
పీలేరు మండలం, కాకులారంపల్లి పంచాయితీ, ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్ కుమార్ రెడ్డి శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలోని కోదండ రాముని ఆలయ ప్రాంగణంలో శనివారం తిరుపతికి చెందిన రమాదేవి సూపర్ స్పెషాలిటీ మల్టీ హాస్పిటల్ వైద్య బృందం వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించునున్నట్లు చెప్పారు. జనవరి 4 శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## ప్రొద్దుటూరు రేషన్ బియ్యం పట్టివేత

ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఆటోనగర్ లోని గోడౌన్లో అక్రమంగా నిలువ ఉంచిన 184 బస్తాల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గంగయ్య మాట్లాడుతూ పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆటోనగర్ లో ఒక గోడౌన్ లో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని తాళాలు పగలగొట్టి 184 బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతర రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా చేసి అక్రమ బియ్యాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు. బియ్యం అక్రమార్కులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సేవాకార్యక్రమాలు

బద్వేలు, జనవరి3, ప్రభాతవార్త :



శుక్రవారం నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగా పేదలకు, అనాధలకు అన్నదాన కార్యక్రమం, అలాగేటీడీపీ కార్యకర్తల ఆద్వర్యంలో రక్తదాన శిబిరం,అంతేగాక పేదవిద్యార్థులకు పుస్తకాలు మరియు పండ్లు అందజేశారు.

## మాజీ మంత్రి రామచంద్రయ్యను పరామర్శించిన బద్వేలు సీనియర్ అడ్వకేట్

బద్వేలు అర్బన్, జనవరి 3 (ప్రభాతవార్త)



మాజీ మంత్రి చెన్నం శెట్టి రామచంద్రయ్యను శనివారం బద్వేల్ సీనియర్ అడ్వకేట్ పి వి ఎన్. ప్రసాద్, మున్సిపాలిటీ 16 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జి లకిడి విజయభాస్కర్ లు పరామర్శించారు. ఇటీవల ఆయన కుమారుడు విష్ణు స్వరూప్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బద్వేల్ కు చెందిన అడ్వకేట్ పీవీఎన్ ప్రసాద్, టిడిపి నేత విజయ భాస్కర్ లు కడపలోని ఆయన స్వగృహానికి చేరుకొని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణుస్వరూప్ అప్పుడే చనిపోవడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. రామచంద్రయ్య కుటుంబానికి దేవుడు మనోనిబ్బరాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనను పరామర్శించిన వారిలో జిలాని తదితరులు ఉన్నారు.

## ప్రతి రైతు ఈకేవైసీ చేసుకోవాలి

పెండ్లిమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని గంగనపల్లె, తిప్పిరెడ్డిపల్లె రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట ఈకేవైసీని మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో వేరుశనగ, మినుము, పెసర, వరి, నూగు పంటలు 2660 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది చైతన్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం జయప్రదం చేయండి

బద్వేలు అర్బన్, జనవరి3, ప్రభాతవార్త :



ఈ నెల 5వ తేదిన విజయవాడలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా దూండి రాకేష్, స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా బద్వేలుకు చెందిన పరిటాల వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు చేయబోయే ప్రమాణస్వీకార మహోత్సవానికి జిల్లా నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు విశేష సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదిన విజయవాడలో జరగబోయే ప్రమాణస్వీకారం కార్యక్రమానికి బద్వేలు పట్టణం వీరారెడ్డి కళాశాల వద్ద నుంచి 4వ తేది రాత్రి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిఆశీస్సులతో ప్రత్యేక బస్సు అక్కడినుంచి బయలుదేరడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పలువురికి పిలుపునిచ్చారు.

## నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలు

సిద్దవటం, జనవరి 3, ప్రభాతవార్త:
కడప-చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున కారు కల్వర్టును ఢీకొనడంతో నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. సిద్దవటం పోలీసులు చెప్పిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున 2.30 గంటలకు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో కారు డ్రైవర్ నిద్రమత్తులో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. నాగరాజు, రమేష్, రామారావు, దురారావు, ఈస్ట్ గోదావరి జిల్లా ఏలూరు ప్రాంతానికి చెందిన వారీగా గుర్తించామన్నారు. మెరుగైన వైద్య సేవలు కోసం రిమ్స్‌కు తరలించారని జరిగిన ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## 20వేల మొక్కలను నాటే కార్యక్రమం చేపడతున్నాం

సిద్దవటం, జనవరి 3, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కడప జిల్లా అటవీ శాఖాధికారి సూచనలతో మండలంలో 20వేల మొక్కలను నాటాలనే లక్ష్యంగా నర్సరీ ఏర్పాటు చేస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ వాతావరణం కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతున్నామని పెంచిన మొక్కలను ప్రజలకు అందిస్తామన్నారు. మొక్కలను పెంచి పోషించడం వలన సమృద్ధిగా వర్షాలు పడతాయని పంట పొలాలు పచ్చగా ఉంటాయన్నారు. వర్షాల కారణంగా భూమి సారవంతం అవుతుందని వేసిన పంటలు అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందని దీంతో రైతులు మంచి లాభాలు సాధించవచ్చన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

పీలేరు, జనవరి 03 ప్రభాతవార్త:
రెవెన్యూ సదస్సులో వచ్చిన భూసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రత్యేకాధికారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. రమా అన్నారు. శుక్రవారం మండలంలోని గూడరేవుపల్లె, జాండ్ల పంచాయతీ లకు సంబంధించి గూడరేవుపల్లె గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాలకు సంబంధించి మొత్తం 70 అర్జీలు వచ్చాయని, భూసమస్యలకు -60, మిగిలినవి వివిధ సమస్యలపై 10 అర్జీలు వచ్చాయన్నారు. వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి గడువులోపు ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు ఎం. భీమేశ్వరరావు, నోడల్ అధికారి భరత్‌కుమార్‌రెడ్డి , సర్వేయర్ కిరణ్మయి,. వీఆర్ఓ హేమంత్ నాయక్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## హామీలన్నింటికి కూటమి ప్రభుత్వం మంగళం

మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :
ఎన్నికల హామీలన్నింటికి కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళం పాడారని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం ఆయన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు ఎన్నో హామీలిచ్చారన్నారు. పెన్షన్ తప్పా ఇంతవరకు ఒక్క హామీ కూడా ప్రభుత్వం నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన క్యాబినెట్ సమావేశంలో హామీలపై చర్చించి ప్రజల ఆశలు నెరవేర్చుతారని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినెలా బటన్ నొక్కి పథకాల నిధులను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేసేవారన్నారు. అలాంటిది ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని రంగాల వారిని మోసం చేస్తోందన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరారు.

## సావిత్రిబాయి జయంతి వేడుకలు

రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని విద్యాశాఖా కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భర్త అడుగుజాడలన్లో నడిచి సామాజిక న్యాయం కోసం, అగణగారిన వర్గాల కోసం కృషి చేసిన మహిళ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిఆర్‌పి దామోదర్, సుధాకర్‌రెడ్డి, హరి, రామాంజులు, నాగరాజు, అనిత, అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లులను,బడి పిల్లలను, రైతన్నలను మోసగించడం భావ్యమా?



**వేంపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**
రాష్ట్రం లోని టిడిపి కూటమి ప్రభుత్వం తల్లులను, బడి పిల్లలను, రైతన్నలను మోసగించడం భావ్యం కాదని మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు అని, అందులో ప్రధానమైనది తల్లికి వందనం పథకం అన్నారు. ఈ పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చిందని, రాష్ట్రంలో 45 లక్షల మంది తల్లులు, 83 లక్షల మంది బడి పిల్లలు ఉన్నారని, ఏడాదికి రూ 12,450 కోట్లు ఇవ్వాలన్నారు. ఇంతవరకు పైసా ఇవ్వలేదన్నారు. ఈ సంవత్సరం ఇవ్వ లేము.వచ్చే ఏడాది నుంచిఇవ్వాలని గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని, ఈ నిర్ణయం మాట తప్పడమే అవుతుందన్నారు. తల్లులను, బడి పిల్లలను మోసం చేయడమే అవుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ20వేలు ఆర్థిక సాయం చేస్తామని టిడిపి కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్, మహబూబ్ బాషా, రమణ, నాగరాజు, వినయ్, రవి, వేమా రాజా, మధార్, వేమయ్య, బద్రి, సుబ్బరాయుడు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాలు సకాలంలో పంపిణీ చేయండి

**తంబళ్లపల్లె జనవరి 3 ప్రభాతవార్త ః**



మండలంలోని మారుమూల గ్రామాలలో ఇంటింటికి సకాలంలో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఎన్ఫోర్స్మెంట్ భువనేశ్వరి సూచించారు. శుక్రవారం ఆమె తంబళ్లపల్లెకు సమీపంలోని మూడవ మెంబర్ స్టోర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నిత్యవసర సరుకులు పంపిణీ రికార్డులు, తూకాలు, లబ్ధిదారుల పంపిణీ పై ఆరా తీశారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాప్ లబ్ధిదారులు సంక్రాంతి కానుక పంపిణీ చేయాలని దీంతోపాటు లబ్ధిదారులకు కేటాయించిన షాపుల్లోనే సరుకులు తీసుకునేలా సూచించాలని, పామాయిల్, గోధుమపిండి, తదితర సరుకులు పంపిణీ చేయాలని కోరారు. నిత్యావసర సరుకులు పండుగకు ముందే లబ్ధిదారులకు పంపిణీ చేసేలా స్టోర్ డీలర్లు ఎండిఎం నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. ఆమె వెంట వీఆర్‌ఏ హరి, డీలర్ సుజాత, ఎండిఎం నిర్వాహకుడు బాలాజీ లబ్ధిదారులు ఉన్నారు.

## గుండ్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌గా అశోక్

**తంబళ్లపల్లె జనవరి 3 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ క్షేత్ర సహాయకుడిగా గుండ్లపల్లికు చెందిన అశోక్ నియమితులైనట్లు ఏపీవో అంజనప్ప తెలిపారు. శుక్రవారం జిల్లా పీడి నుండి వచ్చిన నియామక పత్రం క్షేత్ర సహాయకుడు అశోక్ కు అందజేశారు. గుండ్లపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేసి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించి సహకరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సోమశేఖర్,కాలా నారాయణ, జగదీష్, జైపాల్ నాయుడు, పెద్ద వీరభద్ర, మధు, అల్లావుద్దీన్, ఐసుల కిట్ట, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి : జనవరి 03 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఎంఇఒ 1 చక్రే నాయక్, ఎంఇఒ 2 వెంకటసుబ్బయ్యల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడో తారీఖున మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిందని, ఈమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందన్నారు. 1848లో బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు మొట్టమొదటిగా భారతదేశంలో మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్ర లో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ 1 చక్రే నాయక్, ఎంఇఒ 2 వెంకట సుబ్బయ్య, ఏ.పి.ఓ నిరంజన్, సీఆర్పీలు రామాంజనేయులు, మల్లికార్జున, బాబాఫక్రుద్దీన్, రామ్మోహన్, చంద్రకళ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి ఐఈఆర్టీ కి రాష్ట్ర స్థాయి అవార్డు

**వేంపల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**



వేంపల్లి మండల ఐఈఆర్టీ యశోద, భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రం చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి సావిత్రీ బాయి పూలే అవార్డును అతిథుల చేతుల మీదుగా బహూకరించారు. విజయవాడలో శుక్రవారం నిర్వహించిన వేడుకలో ఈ అవార్డు రావటం మరింత బాధ్యతను పెంచిందని ఆమె అన్నారు. అవార్డు రావటం పట్ల జిల్లా ఐఈ కోఆర్డినేటర్ కేశవరెడ్డి, అసిస్టెంట్ రమణ మూర్తి, మండల విద్యా శాఖ అధికారులు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్, ఐఈఆర్టీలు, సిబ్బంది తల్లితండ్రులు అభినందనలు తెలిపారు.

## పర్యవసానాలపై అవగాహన సదస్సు




**ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త**
ఐడియల్ యూత్ మూమెంట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల అశ్లీల వ్యతిరేక రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మద్యం మరియు మత్తు పదార్థాల వాటి పర్యవసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు తమ ఉన్నత భవిష్యత్తు కోసం ఇప్పటినుంచే మత్తు వ్యతిరేకతపై పోరాడి భారతదేశానికి మత్తు లేని సమాజాన్ని తయారు చేయాలని ప్రముఖ వక్తలు తెలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీజే ఐ హెచ్ రాష్ట్ర సభ్యులు ఎన్ఎస్ మొహద్దీన్ ఏపీ ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి ఎస్ సలీం కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు లెక్చరర్ సురేష్ బాబు ఐవైఎం బాధ్యులు అబ్దుల్ ముహిత్ షఫీ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తొండూరు రిపోర్టర్‌పై దాడి

**తొండూరు, జనవరి 3, ప్రభాతవార్త :**
తొండూరు మండల రిపోర్టర్‌పై శుక్రవారం దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనకు సంబంధించి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. దాడిలో గాయపడిన రిపోర్టర్ చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యసేవలు పొందుతున్నారు. సందర్భంగా రిపోర్టర్ మాట్లాడుతూ తొండూరు మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన కొంతమంది ఉద్దేశపూర్వకంగా తనపై దాడి చేశారన్నారు. చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చానని తెలిపారు.

## ఎస్సీ పేరుతో నకిలీ సర్టిఫికెట్ల జారీపై చర్యలు తీసుకోండి



**ప్రొద్దుటూరు జనవరి 3, ప్రభాతవార్త**
ఎస్సీ పేరుతో ఇతర కులాల వారికి నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ విజ్ఞప్తి చేశారు శుక్రవారం కడపకు విచ్చేసిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాను కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేందుకు ఏకసభ్య కమిషన్ను ఏర్పాటు చేసి రాజీవ్ రంజన్ మిశ్రాను ప్రత్యేక అధికారిగా నియమించడం సంతోషకరమన్నారు. ఈ మధ్యకాలంలో సచివాలయాల ద్వారా ఎస్సీ నకిలీ సర్టిఫికెట్లు ఇతర కులాల వారికి వందల సంఖ్యలో జారీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీలుగా ఉన్నవారు కూడా ఎస్సీలుగా సర్టిఫికెట్లు తెచ్చుకోవడం బాధాకరమన్నారు. ప్రొద్దుటూరులో సుమారు 3 వందల ఎస్సీ నకిలీ సర్టిఫికెట్లు జారీ అయినట్లు తెలుస్తోందని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## 146 రకం నువ్వులు పంపిణీ



**మైదుకూరు, జనవరి 03, ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంటలో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగానూనె గింజలైన నువ్వుల రకం వై.ఎల్.ఎం 146 రకాన్ని రైతులకు అందించారు.సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి యం.బాలకృష్ణ మాట్లాడుతూ నువ్వుల పంటను ఏ రకంగా వేసుకోవాలి, విత్తనశుద్ధి, చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. వ్యవసాయ పంటల్లో (మినుములు, నువ్వులు, మరియు వేరుశనగలో) చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. డాక్టర్ బి.ఎస్.కాంతి శ్రీ, రైతులతో కూరగాయ పంటలలో చేపట్టవలసిన విలువ ఆధారిత పదార్థాల పైన వివరించారు.శిక్షణ కార్యక్రమం తర్వాత మిట్టమానపల్లి, పలుగురాళ్ల పల్లి, సోమిరెడ్డిపల్లి, పొన్నతోట, చాపాడు మరియు జౌకుపల్లి, రైతులు 25 మందికి నువ్వుల రకం146 రకాన్ని రైతులందరికీ అందించారు. ఒక ఎకరాకి 25 కిలోల విత్తనాన్ని అందించారు. అలాగే కలుపు మందు పెండీ మెథాలిన్ 1 లీటరును రైతులకు అందించారు.అందరూ విత్తన శుద్ధి చేసుకుని విత్తనాన్ని వేసుకోవాలని తెలియజేశారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



**రాయచోటి, జనవరి 3ప్రభాత వార్త**
రాయచోటి మండలం, కాటిమాయకుంట గ్రామం, రెడ్డివారిపల్లిలో నీటి సమస్య పరిష్కారానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి శుక్రవారం నూతన బోర్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్య చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నూతన బోర్లు వేసి మోటార్లు బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండ భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖరాన్ని విజయవంతం చేయండి

**రామాపురం: జనవరి 03, ప్రభాతవార్త**
ఈనెల 5వ తేదీన విజయవాడ గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ వద్ద నిర్వహించే హైందవ శంకరానికి లక్షలాదిగా హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వీరారెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు ప్రభుత్వ ప్రమేయం లేకుండా హిందూ ధార్మిక సంస్థలకు అప్పజెప్పాలని విశ్వహిందూ పరిషత్ మొదటినుంచి డిమాండ్ చేస్తుందన్నారు పూజ ధర్మాచార్యులు శుభాశీస్సులతో దేశవ్యాప్త ఉద్యమానికి ప్రభుత్వాలు వెంటనే స్పందించి హిందువుల మనోభావాలను సమస్యలను గుర్తించాలన్న లక్ష్యంతో తలపెట్టిన హైందవ శంకరావాన్ని లక్షలాదిగా హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

**ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు శుక్రవారం సమాఖ్య ప్రధాన కార్యదర్శి దేవేంద్రుడి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి దేవేంద్రుడు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొని స్త్రీ విద్య కోసం పాటుపడ్డారని సుమారు 52 పాఠశాల నెలకొల్పారని తెలిపారు. ఉపాధ్యక్షులు జిసి పుల్లయ్య మాట్లాడుతూ ఆమె జీవితం మనకు ఆదర్శనీయమన్నారు. కొత్తపల్లి శీను మాట్లాడుతూ ఆమె మొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మనందరికీ గర్వకారణం అని ఆమె ఆశయాలు నేటికి అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మడకా సంటయ్య, గౌరవ సలహాదారులు జి నాగయ్య, కార్యదర్శులు భాస్కర రావు, చౌడయ్య పరమేశ్వరరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిభాయి పూలే జీవితం ఆదర్శనీయం

**ప్రొద్దుటూరు, జనవరి 3 ప్రభాతవార్త**



సమాజంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొని స్త్రీ విద్య కై ఉద్యమించిన సావిత్రి బాయీ పూలే జీవితం మనందరికీ ఆదర్శనీయమని టిడిపి బీసీ నాయకులు మరియు ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్ రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యా ఉద్యమ సిద్ధాంత కర్త, భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, 12 మే 1848న దేశంలో బహుజనులకు మెట్టమెదటి పాఠశాల ప్రారంభించారని వివరించారు. 1848 లోనే విద్యా ఉద్యమం ప్రారంభించిన దేశంలో మెదటి మహిళ ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, సోమలార్ పల్లి శివ యాదవ్, నల్లం రవిశంకర్, పూల అన్వర్ భాష, సురేష్, డ్రైవర్ భాష, యేసునాథరెడ్డి, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏక సభ్య కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి



**కడప కార్పొరేషన్, జనవరి 03 ప్రభాతవార్త:**
షెడ్యూల్ కులాలలోని ఉప వర్గీకరణపై విజ్ఞప్తులను స్వీకరించి విచారణ చేయడానికి ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాను శుక్రవారం కడప స్టేట్ గెస్ట్ హౌస్ లో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు జంపు చంద్ర శేఖర్, కడప జిల్లా నాయకులు పస్తం అంజి, మోతే పెద్ద జమన్న లు మాట్లాడుతూ రాష్ట్రంలో బేడ బుడగ జంగం వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏకసభ్య కమిషన్ కు క్షుణంగా వివరించినట్లు తెలిపారు. బేడ బుడగ జంగం కులాం వారికి తప్పకుండా న్యాయం చేస్తానని కమిషన్ తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రాయచోటి బద్వేల్ మైదుకూరు జమ్మలమడుగు పులివెందుల కమలాపురం బుడగ జంగం నాయకులు వెంకటేశు, జమ్మయ్య, నారాయణ, నల్లప్ప, సుంకన్న, రాముడు, కోడిగంటి ఆంజనేయ, పెంటయ్య, శంకర్, లక్ష్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

## 7న మహిళలకు జిల్లా స్థాయి కబడ్డి పోటీలు

**ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త**
భారత ప్రభుత్వ క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు వికసిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఈనెల 7న ప్రొద్దుటూరు లో జిల్లా స్థాయిలో మహిళలు కు కబడ్డీ పోటీలు స్థానిక ఎద్దుల సుబ్బమ్మ గర్ల్స్ హైస్కూల్ మరియు అనిబెసెంట్ మున్సిపల్ మైదానంలో నిర్వహించనున్నట్లు వికసిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివప్రసాద్ తెలిపారు. ఈ కబడ్డీ పోటీల నందు 15 నుండి 29 సంవత్సరాలలోపు మహిళలు పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు నగదు ప్రోత్సాహకాలు మొదటి బహుమతి 10 వేల రూపాయలు, రెండవ బహుమతి 7 వేల రూపాయలు, మూడోవ బహుమతి 5 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్ అందించనున్నట్లు శూలం శివ ప్రసాద్ యాదవ్ తెలిపారు. పోటీలో పాల్గొనదలచిన వారు 9154195061, 9642471600 నెంబర్ల కు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## అర్హులకు న్యాయం చేయండి

**పుల్లంపేట :జనవరి 3 (ప్రభాతవార్త)**



నకిలీ ఆన్లైన్ తొలగించి, హక్కుదారులకు న్యాయం చేయాలని, హక్కులేని వారు ఆక్రమించుకున్న భూములను రికార్డుల నుంచి తొలగించాలని గ్రామస్తులు రెవెన్యూ సదస్సులో అధికారులకు అర్జీలు శుక్రవారం అందజేశారు. వివరాల్లోకెళితే పుల్లంపేట మండలం దేవసముద్రం రెవెన్యూ గ్రామంలో వ్యవసాయ భూమి హక్కుదారులకు లేకుండా నకిలీలు ఎవరో ఆన్లైన్ చేసుకున్నారని అర్జీలో వివరించారు. అంతేకాకుండా వత్తలూరు గ్రామపంచాయతీని నాలుగు పంచాయతీలుగ విభజించాలని సదస్సులో అర్జీఇవ్వడం జరిగింది. గర్వసముద్రం రెవెన్యూ సదస్సులో శుక్రవారం 106 అర్జీలు వచ్చినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఇందులో రెవెన్యూకి సంబంధించి 37,పెన్షన్ కు సంబంధించి 44 ,హౌసింగ్ కు సంబంధించి7, రేషన్ కార్డులకు సంబంధించి13, ఎంపీడీవో ఆఫీస్‌కు సంబంధించి రెండు, సర్వేకు సంబంధించి ఒకటి, దేవాదాయ శాఖకు సంబంధించి రెండు, అర్జీలు వచ్చినట్లు ఆయన అందులో పేర్కొన్నారు. ఈ సదస్సులో తాసిల్దార్, సర్వేయర్స్ శ్రీరాములు సిబ్బంది గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మూరీ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**వాల్మీకిపురం, డిసెంబర్ 03 ప్రభాతవార్త:**
తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త, బడుగుల విద్యా జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక తరిగొండ రోడ్డులోని మైనార్టీ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ పూలే దంపతులు తమ జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, సామాజిక చైతన్యం కోసమే త్యాగం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమామంజుల, అధ్యాపకులు లోకనాథం, ఖాజాబి, బాబాజాన్, హుస్సేన్, రెడ్డెమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**వాల్మీకిపురం, డిసెంబర్ 03 ప్రభాతవార్త:**



గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు చేపట్టిందని స్థానిక తహశీల్దార్ పామిలేటి అన్నారు. శుక్రవారం మండలంలోని జర్రావారిపల్లిలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పామిలేటి మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ఉన్న వారు పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అలాగే దేవాదాయశాఖ జిల్లా అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ దేవాదాయశాఖ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పలువురు రైతులు దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదని, వెంటనే కౌలు చెల్లించి రసీదులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి వెంకట్, ఆర్ఐ సుగుణ, సర్వేయర్ పూర్ణచంద్ర, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వలిగట్ల వెంకట్రమణ, సర్పంచ్ మునిభాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## కంబరాయిని గుట్ట గోడపత్రాలు ఆవిష్కరణ

**రాయచోటి, జనవరి 3:ప్రభాతవార్త:**
రామాపురం మండలం, బండపల్లి గ్రామం, కుంభరాయినికొండ, శ్రీ మహావిష్ణువు దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా జనవరి 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు, సుదర్శన యాగం, చండీయాగం, చక్రస్నానం, కల్యాణ మహోత్సవాలకు హాజరుకావాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆలయ నిర్వహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి దేవుని కార్యక్రమాలకు తప్పకుండా హాజరవుతానని వారికి తెలిపారు.



## ధర్నాను విజయవంతం చేయండి



**మైదుకూరు, జనవరి 03, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయులపై డీఈఓ మీనాక్షి అనుచిత వైఖరికి నిరసనగా రేపు కడపలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగబోయే ధర్నాకు ఉపాధ్యాయులంతా తరలిరావాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. మైదుకూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి విద్యాబుద్ధులు అందించే ఉపాధ్యాయుల ఆత్మవిశ్వాసం దెబ్బతీసేలా డీఈఓ వ్యవహరించడం తగదన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణంలో ఎస్‌టియు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామ్మోహన్, ఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కోసం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కడప జిల్లా డిఈఓ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్జెయుపి ప్రధాన కార్యదర్శి జి.పద్మనాభయ్య, సీనియర్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ రెడ్డి, మున్నెయ, ఆనంద్, సురేంద్రనాయక్ మరియు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ



**ఎర్రగుంట్ల జనవరి 3 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిలంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఎర్రగుంట్ల మండల అధికారి శివప్రసాద్ ఆకస్మికతానికి చేశారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగ సూచనలు ఇచ్చారు. అక్కడ సమస్యలను ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రుచితో కూడిన నాణ్యమైన భోజనం ఇవ్వాలని తెలిపారు. వంట చేసేవారు శుభ్రతను పాటించాలని చెప్పారు .వారంలో రోజు ఇద్దరూ ఉపాధ్యాయులు భోజనాలను పరిశీలించి వారు కూడా అక్కడ భోజనాలు చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం చేసి సిబ్బందిని అభినందించారు.

## ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ జరగాలి



**పులివెందుల, జనవరి 3, ప్రభాతవార్త :**
ఎండియు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ పంపిణీ జరగాలని వైకాపా నాయకులు కోరారు. పులివెందులలో శుక్రవారం ఆర్డీవో చిన్నయ్యను వారు కలిసి వినతి పత్రం సమర్పించారు. పులివెందుల పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా వెహికల్స్‌కు సంబంధించిన ఆపరేటర్లను కొంత మంది వ్యక్తులు బెదిరించి రేషన్ డీలర్ల ఇంటి దగ్గర ఎండీయు వెహికల్ ఆపరేటర్లను తమ బయోమెట్రిక్ పరికరాలు ఉపయోగించి ప్రజలకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. దీని వలన ప్రజలకు రేషన్ పంపిణి సరిగ్గా జరగకపోగా అనేక అక్రమాలకు నెలవుగా మారిందన్నారు. గతంలో మాదిరిగా ఇంటిఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా ప్రెసిడెంట్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమోళి, కౌన్సిలర్ లు మూలి మహేష్ రెడ్డి, కో అప్షన్ చంద్రమోళి సంపత్, ఫక్రుద్దీన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర మక్కా యాత్ర చేయడం ఎంతో అదృష్టం

**జమ్మలమడుగు, జనవరి 3, ప్రభాతవార్త:**



ముస్లింలు జీవితంలో ఒక్కసారైనా పవిత్ర మక్కా యాత్ర చేయడం ఎంతో అదృష్టమని ఈ యాత్రలో ఎంతో పవిత్రంగా ఉండి అల్లాహ్‌ను స్మరించుకుంటూ ఉమ్రా యాత్ర (పవిత్ర మక్కా యాత్ర) నిర్వహించాలని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషాఖాద్రి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జామియా మసీదులో జుమ్మా నమాజు అనంతరం జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులు పీఠాధిపతి మక్కా యాత్రకు వెళ్తున్న సందర్భంగా ఆయనను కాశ్మీరు శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం పీఠాధిపతి మాట్లాడుతూ ఈ పవిత్ర మక్కా యాత్ర జీవితంలో తాము చేసిన పాపాలు క్షమించాలని అల్లాహ్‌ను వేడుకోవాలని సూచించారు. అనంతరం మక్కా యాత్ర చేయడం వల్ల లభించే పుణ్య ఫలాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని తనిఖీ

**పెండ్లిమర్రి, జనవరి 3, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పెండ్లిమర్రి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఉదయం కడప జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామంలో వాటర్ క్లోరినేషన్ ట్యాంక్ క్లీనింగ్ పంచాయతీ పన్ను వసూలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో వాటర్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలన్నారు. వాటర్ ట్యాంక్‌ను శుభ్రపరిచి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలన్నారు. పంచాయతీలోని అన్ని ఇళ్లకు షాపులకు పన్ను వసూలు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. పన్ను వసూలు మార్చి 30వ తేదీ పూర్తయ్యేలా చూడాలన్నారు. అలాగే వర్మీకంపోస్టు ఎరువులు తయారయ్యేలా కృషి చేయాలని పంచాయతీకి ఆదాయం వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శివరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగమల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, గంగులయ్య, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతోని భవిష్యత్తుకు పునాది



కడప ఎడ్యుకేషన్, జనవరి 3 ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తు నిర్మాణానికి ఆలోచనలను సృజనాత్మకత ద్వారా నేను పెంపొందించే విధంగా ఉండాలని మంచివైపు అడుగులు వేస్తూ చెడు ఆలోచనలకు దూరంగా ఉండాలని ప్రభుత్వ విప్ కడప MLA రెడ్డప్ప గారి మాధవి రెడ్డి సూచించార శుక్రవారం కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిల్ నందు కడప జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా సాయి సైన్స్ ఫెయిర్(లకోజీ సంజీవరాయ శర్మ) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె విద్యార్థులుతో మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన ధోరణి సృజనాత్మక పెంపొందించే విధంగా ఉండాలని భవిష్యత్తు నిర్మించుకునే విధంగా అడుగులు పడాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లా స్థాయిలో పాఠశాలలో నిర్వహించినప్పుడు ఉపాధ్యాయులకు విద్యార్థులకు సాన్నిహిత్యం పెరుగుతుందని అప్పుడు విద్యాభివృద్ధిలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఒక మార్గదర్శకుడుగా కూడా ఉపయోగపడతాడని సూచించారు. SSC ఫలితాలలో వైఎస్ఆర్ జిల్లా వెనుకలో ఉందని ఈ విద్యా సంవత్సరం ఎస్ఎస్సి విద్యార్థులు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచాలని ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పాస్ అవ్వాలని సూచించారు..అనంతరం జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, దీఈవీ ఎబనైజర్. మాట్లాడుతూ జిల్లాలోని 36 మండలాల నుండి వ్యక్తిగత గ్రూపు ఉపాధ్యాయ విభాగాలలో ప్రాజెక్టు ప్రదర్శించాలని ఇందులో చక్కటి ప్రాజెక్టులను మొదటి రెండు స్థానాల్లో ఎంపిక చేయబడ్డాయని వారు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు. అనంతరం సౌత్ ఇండియా లెవెల్ లో జరిగే పాండిచ్చేరి నందు కార్యక్రమంలో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. న్యాయ నిర్ణయితలుగా విచ్చేసిన డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ పి వి కృష్ణారెడ్డి డాక్టర్ సుధాకర్ రెడ్డి పలు సూచనలు చేశారు..అనంతరం ప్రభుత్వ విప్ ఉత్తమ ప్రతిభ కల్పించిన ప్రాజెక్టులను సీల్డ్ కవర్ ద్వారా ఓపెన్ చేసి విద్యార్థుల పేర్లను అనౌన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి, 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ, డీసీబీ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష సెక్టోరియల్ ఆఫీసర్ కేశవరెడ్డి, విశ్వనాధ్ రెడ్డి, దశరథ రామ్ రెడ్డి, గంగాధర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే



యర్రగుంట్ల జనవరి 3 ప్రభాతవార్త

స్థానిక ఎర్రగుంట్ల బాలికా ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక సమతా విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర దేవి జిల్లా సమతా నాయకులు వై అరుణ కో కన్వీనర్ హన్నా ఎస్తేర్లు మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని 19వ శతాబ్దపు సంకెళ్లను తెంచి సమాజంలో దళితులకు, బాలికలకు విద్యను నేర్పించడానికి కృషి చేశారు. గత 5 సంవత్సరాలుగా సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలన్నారు . సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించి పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలియజేశారు. నేడు సర్వశిక్షా అభియాన్ విద్య హక్కు చట్టం మరియు విద్యను ప్రోత్సహించడానికి మధ్యాహ్న భోజనం లాంటి పథకాలు ప్రోత్సాహకాలు ఉన్నందున మహిళలు బాగా చదవ గలుగుతున్నారన్నారు. ఆమె అమ్మాయిలను చదివించి సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు పనిచేశారు. ఆమె సేవలను నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న మాట్లాడుతూ సామాజిక రుగ్మతలైన అంటరానితనాన్ని మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ సామాజిక చైతన్యం కలిగించే అనేక కార్యక్రమాలు సావిత్రి భాయి పూలే ముందుండి నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో జెవివే పట్టణ నాయకులు రాంప్రసాద్‌రెడ్డి అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సాయిత్రిబాయి పూలే జయంతి

### పలుచోట్ల సాయిత్రిబాయి చిత్రపటానికి నివాళులు



మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

మహిళల్లో చైతన్యం తీసుకురావటానికి పోరాటం చేసిన సావిత్రిబాయిపూలే 194వ జయంతిని శుక్రవారం పట్టణంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. మహిళా డిగ్రీ కళాశాలలో భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరై ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జడ్పి ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ముంతాజ్‌బేగంకు అందజేశారు. శ్రీచందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. బహుజన యువసేన ఆధ్వర్యంలో జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూల జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానసభ ఏర్పాటు చేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. యువత ముఖ్యంగా ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పునిత్ బివైఎస్ నాయకులు మహిళా ఉపాధ్యాయలకు మెమెంటోలు ఇచ్చి జ్ఞానాంభిక కళాశాల రమాదేవిని సన్మానించారు. బాస్ కార్యాలయంలో బాస్ సేతలు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. టిడిపి నాయకులు నాగూర్‌వల్లి, సోయాప్‌శీన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిగింది. పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వెలుగు స్కూల్ కన్వీనర్ బాగ్యలక్ష్మికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం.ఉదయ్‌మోహన్‌రెడ్డి, విజయభారతిస్కూల్ కరస్పాండెంట్ సేతు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరమ్మతుకు నోచుకోని రోడ్డు



సుండుపల్లె, జనవరి03,ప్రభాతవార్త:

మండల కేంద్రం నుండి పెద్ద బలిజ పల్లి , సామిసేనిగడ్డ కు వెళ్లే రహదారి గుంతల మయం అయ్యి వాహనదారులు ప్రతిరోజూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారిలో 5 గ్రామాల ప్రజలు నిరంతరం తిరుగుతూ ఉంటారు. ప్రతి రోజూ ఈ రహదారిలో స్కూల్ బస్సులు, ఆటోలు మరియు ద్విచక్ర వాహనాలు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. వర్షం పడితే వర్షపు నీరు ఆ గుంతలలో నిల్వ ఉండి కనీసం నడిచి వెళ్లడానికి కూడా వీలు లేకుండా చాలా ఇబ్బందిగా ఉందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రాజకీయ నాయకులు, అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, ఆ గ్రామల ప్రజలు కోరుతున్నారు.

## ఆదర్శ ప్రాయురాలు సావిత్రిబాయి పూలే..




కడప కార్పొరేషన్, జనవరి 03 ప్రభాతవార్త:

సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం పాటుపడిందని, సంఘ సేవకురాలిగా కృషి చేసిందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులురెడ్డిలు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కడప పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకుని మహిళలు విద్యారంగంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్, వెంకటేశ్వర్లు, కళ్యా సుధాకర్ పాల్గొన్నారు.

## మహిళా విద్య కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే




ప్రొద్దుటూరు జనవరి 3 ప్రభాతవార్త

మహిళలకు విద్యను దూరం పెట్టిన సాంప్రదాయాలు సనాతన ధర్మంను ధిక్కరించి పోరాడిన దీరవనిత సావిత్రిబాయి పూలే అని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి వరలక్ష్మి కొనియాడారు శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీలో సావిత్రిబాయి పోరాట జీవితంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వరలక్ష్మీ మాట్లాడుతూ కులాధిపత్య భావజాలం మహిళలపై అణిచివేత ఉన్న కరుడుగట్టిన సమాజంలో సావిత్రిబాయి పూలే స్త్రీలకు విద్య ద్వారానే సమానత్వం సిద్ధిస్తుందని భావించి పోరాడిందన్నారు ముఖ్యంగాదళితులు బహుజనుల పై సాగుతున్న అంటరానితనం కుల వివక్ష పై ఆమె జ్యోతిరావు పూలే సహచరాలుగా సామాజిక విప్లవం కోసం పోరాడిందన్నారు. చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ మాట్లాడుతూ మహిళా విద్యకు ఉన్న కులమతాల అడ్డుగోడలను కూల్చివేసి సామాజిక సమానత్వానికి బీజాలు వేసిన తొలి మహిళ సావిత్రి బాయి పూలే అన్నారు. ఆమె వారసత్వాన్ని పునికి పుచ్చుకొని చదువుల తల్లిగా ప్రతి బడిలో ఆమె విగ్రహం నెలకొల్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి శక్తి కన్వీనర్ వడ్ల హరిత మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవి జమాతే ఇస్లాం హింద్ మహిళా విభాగం కన్వీనర్ రెహనా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ విధానాన్ని పాటిద్దాం

### మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి



మదనపల్లె, జనవరి 3 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వ విధానాన్ని పాటిద్దామంటూ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో భువనేశ్వర్‌సత్యా నివాసానికి వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన అల్పాహారం అనంతరం సొసైటికాలనీలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. అత్యధికంగా బిజెపి సభ్యత్వ నమోదు చేయించి పార్టీని పటిష్టపరచాలన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. జనాభా లెక్కింపు, నియోజకవర్గాల డి లిమిటేషన్, మహిళా బిల్లు, జమిలీ ఎన్నికలు లాంటివి వచ్చినా బిజెపి ఎదుర్కునేందుకు సిద్దంగా ఉండాలన్నారు. కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, బర్నేపల్లి రవికుమార్, భువనేశ్వర్‌సత్యా, పూలనాగరాజు, బండి ఆనంద్, జర్మన్‌రాజు, జెకెవర్మా, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

**మాజీ సిఎంను కలిసిన ఎమ్మెల్యే :**

మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మదనపల్లె పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈసందర్భంగా ఆయనకు శాలువ కప్పి సన్మానించారు.

## ఆర్టీఓచే వాహనాలు తనిఖీ

రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో వాహనాలు తనిఖీ ఆర్టీఓ శివలింగయ్య శుక్రవారం నిర్వహించారు. వాహనాల రికార్డులను పరిశీలించారు. టాక్స్ చెల్లింపులు, కండీషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్‌లైసెన్స్‌లు తనిఖీ చేశారు. రికార్డులు లేని రెండు వాహనాలను సీజ్ చేసి పది వాహనాలకు జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు సంబంధించిన పత్రాలను వాహనాల్లో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల్లో చైతన్యం తీసుకొచ్చిన ఘనత సావిత్రిబాయిపూలేదే



మదనపల్లెక్రైం, జనవరి 3 ప్రభాతవార్త :

మహిళల్లో చైతన్యం తీసుకురావటానికి పోరాటం చేసిన ఘనత సావిత్రిబాయిపూలేదేనని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం 194వ జయంతిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బహుజనసేన అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సావిత్రిపూలబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు చదువుకోవాలని పట్టుబట్టి పాఠశాలలను స్థాపించిన ఘనత సావిత్రిపూలేబాయికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బాలికలకు, దళితులకు విద్య ఎంతో అవసరమని గుర్తించి పాఠశాలలను స్థాపించటం జరిగిందన్నారు. స్వంత ఖర్చులతో పాఠశాలను స్థాపించినా ఆ సమయంలో ఎన్నో ఆడ్డంకుల ఎదురైనా పట్టుదలతో పోరాడిమహిళలకు విద్యనందించటం జరిగిందన్నారు. విజయభారతి విద్యాసంస్థల అధినేత ఎన్.సేతు, బహుజనసేన వ్యవస్థాపకులు శ్రీచందులు మాట్లాడుతూ మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం జరిగింది. 1873లో తన భర్త మహాత్మజ్యోతిరావుపూలే కలిసి సత్యశోదక్ సమాజ్‌ను ప్రారంభించారు. అంతటి మహోన్నత నాయకురాలును సర్మించుకోవటం మన ధర్మం అన్నారు. అనంతరం కస్తూరిబా గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు నాగరత్న, తట్టివారిపల్లి ఉపాధ్యాయురాలు సుజాత, ఎస్ఐ రమాదేవి, లాయర్ ఎ.రమాదేవి, వైద్యురాలు రాధిక, మున్సిపల్‌హెల్త్ వర్కర్ రామక్క, వెలుగు సంస్థ భాగ్యలక్ష్మి, ఫోర్డ్ లలితమ్మ, చైతన్య అనాథబాలల సొసైటీ కవత, మున్సిపల్‌కమీషనర్ ప్రమీల, అధ్యాపకురాలు మోహన్‌వల్లి, జడ్పిటిసి ముంతాజ్‌బేగంలను సావిత్రిబాయి పూలే స్మారక పురస్కారాలను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బహుజనసేన నాయకుల పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్య లు పరిష్కారం



రైల్వే కోడూరు జనవరి 3 ప్రభాత వార్త:

రైతులకు సంబంధించిన భూ సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని సెట్టిగుంట నందు రెవెన్యూ సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా భూ సమస్య ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా సెట్టిగుంట గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించలేక అధికారులు అలసత్వంగా ఉండడంతో ఎట్టకేలకు ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల ద్వారా సంబంధిత రెవిన్యూ అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. మండలంలో అన్ని గ్రామాల కన్నా సెట్టిగుంట గ్రామంలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని సంబంధిత రెవెన్యూ అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మెహబూబ్ చాంద్, ఆర్ఐ విజయలక్ష్మి, సర్వేయర్ బాలసుబ్రహ్మణ్యం, విఆర్వోలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్



రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త

రాజంపేట తాలూకా ఎన్జీవో అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదీయా దేవి శుక్రవారం ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో రాజంపేట తాలుకా అధ్యక్షులు ఎస్వి రమణ, కార్యదర్శి వి. చంద్రశేఖర్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఓవి శివారెడ్డి, ట్రెజరర్ వరదయ్య, ఉపాధ్యక్షులు రామాంజులు, కె.కిరణ్, ఎన్.హరిప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు



రాజంపేట అర్బన్, జనవరి 3 ప్రభాతవార్త

జల వనరుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, చెరువుల అభివృద్ధికి నిధులు కూడా మంజూరు కానున్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం మన్నూరు, ఎంజీపురం, తాళ్లపాక చెరువులో నీరు చేరుతుండడంతో చెరువులను పరిశీలించారు. గంగమ్మకు జల హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి చేసే ప్రభుత్వం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారన్నారు. అన్నమయ్య డ్యాం తెగిపోవడం వలన అనేకమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని, మంచి చేసే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి కూడా సహకరిస్తుంది అనడానికి ప్రస్తుతం చెరువుల్లో చేరుతున్న మీరే నిదర్శనం ఆయన పేర్కొన్నారు. చెరువుల భద్రతకు, పటిష్టతకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ఎక్కడ ఆక్రమణలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. చెరువు ఆక్రమాలు ఎక్కడ ఉన్నా వాటిని తొలగించి రైతులకు నీరు అందించేలా ప్రతి చెరువును నీటితో నింపుతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే చాలా చెరువులు నీటితో కలకలాడుతున్నాయని, భవిష్యత్తులో కూడా కాలువలకు మరమ్మతులు చేసి, చెరువు కట్టలను పటిష్టం చేసి ప్రతి రైతుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, మైనార్టీ నాయకులు గుల్జార్ భాష, రామ్మోహన్ రాజు,తులసి నాగేంద్ర, తేజాల ఆనంద్, ఎస్సీ నాయకులు రామ్మోహన్ పాల్గొన్నారు.

## మారెమ్మకు ప్రత్యేక పూజలు



రామసముద్రం, జనవరి 3 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకుప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలోని వెలసిన గ్రామదేవత మారెమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి పలు రకాల పుష్పాలు, వేపాకుతో అలంకరణచేసి అమ్మవారికి పొంగల్ సమర్పించి మారెమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. పూజారి శీనప్ప, భక్తులకు అమ్మవారిని దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 5న శ్రీ గోదా దేవి శ్రీ మహాలక్ష్మి దేవి సమేత కళ్యాణోత్సవం



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

రాజంపేట పట్టణంలోని తోట కళ్యాణ మండపంలో ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ తిరుప్పావైభక్త సేవా సమితి సభ్యులు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా.. ఆధ్యాత్మికతే పరమావధిగా భావించి లోక కళ్యాణం కోసం శ్రీ తిరుప్పావై భక్త సేవా సమితి సభ్యుల సహకారంతో 2022వ సంవత్సరము నుండి వరుసగా 2022, 2023 సంవత్సరాలలో ధనుర్మాసంలో వైభవోపేతంగా శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీ దేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగిందన్నారు. తిరిగి ఈ ఏడాది ముచ్చటగా 3వ మారు నిర్వహిస్తున్న గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంకు అందరూ ఆహ్వానితులేనన్నారు. ఈ కళ్యాణోత్సవంలో పాల్గొనేందుకు ఎలాంటి పాసులు అక్కర్లేదన్నారు. కళ్యాణ మహోత్సవంలో గోమాత పూజ, తులసి పూజ, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కన్నుల పండువగా ఎదుర్కోల్లు వేడుకలతో అన్ని ఆధ్యాత్మిక కళ్యాణోత్సవ తంతులతో కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ప్రత్యేకంగా వేద పండితులతో ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు . కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆధ్యాత్మిక సంప్రదాయం ప్రకారం అన్న ప్రసాదం ఉంటుందన్నారు. కళ్యాణ వేదికపై దేవేరులతో కలిసి ఆ బ్రహ్మాండ నాయకుడి కళ్యాణోత్సవం నిర్వహించే అవకాశం.. అదృష్టం మా సమితికి 3వ మారు దక్కడం మా సమితి సభ్యుల పూర్వజన్మ సుకృతమన్నారు.రంగ రంగ వైభ వైభవముగా కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవంలో భక్తులు విరివిగా పాల్గొని శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మి దేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితికి చెందిన జి సరిత, పెంచలయ్య నాయుడు, తోట నగేష్, సింధూరి చంద్రశేఖర్, ఉజ్వల, మానస, స్వప్న, చరిత, ప్రమీల, ఎల్లమ్మ, రేఖ, గంగనపల్లి వెంకటరమణ, పుల్లయ్య, రేఖ, కొరముట్ల సాయి హరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి



వీరబల్లి, జనవరి 3 ప్రభాతవార్త;

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కల్గిస్తాయని కడపకు చెందిన లివిన్ డయోగ్నస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని గాలివీటి రామకృష్ణారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని తెలిపారు. అనంతరం విఆర్డియెస్ సురేంద్రారెడ్డి మాట్లాడుతు యువకులు మండల స్థాయికి పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయికి రానించాలని కోరారు. క్రీడారంగంలో యువత రానించడానికి వివేకానంద రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని క్రీడల్లో గెలుపొందిన టీమ్ జట్టుకు రూ. 50,000 లు మరియు కప్, ద్వితీయ బహుమతిగా రూ.30,000లు, కప్ అందచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రఘురామయ్య, భాస్కర్, రాజు, హరి, వీరబల్లి క్రికెట్ క్లబ్ సభ్యులు సభ్యులు మల్లికార్జున, వెంకటేశ్వర్లు, భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మన భావితరాల కోసమే మహనీయుల త్యాగం



కడప కార్పొరేషన్, జనవరి 03 ప్రభాతవార్త:

కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలే అని భావితరాల కోసమే మహనీయుల త్యాగం అని బిసి సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్ అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో కడప నగరంలోని రాజు విద్యాసంస్థల్లో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమావేసి నేర్పించారు. అనంతరం సావిత్రి బాయి పూలే దేశంలో విద్యా వ్యాప్తికి కృషి చేసిన విషయంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు స్టిక్ పెన్నులు, ఎగ్జామ్ ప్యాడులు, పెన్నులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాసా కోదండ రామ్, పాఠశాల కరెస్పాండెంట్ పార్వతి, బిసి నాయకులు, ప్రధానోపాధ్యాయులు బొజ్జ ఓబయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని గుర్తు చేశారు. ఆమె సమాజానికి చేసిన పలు సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాంప్రసాద్, రామ్మోహన్, మహబూబ్ బాష, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, శాంతి, మోనిక, భారతి, సువర్ణ, శివ మనీషా పాల్గొన్నారు.

## కప్పేసిన పొగ మంచు

### ఉదయం 10 గంటల వరకు ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు ప్రజలు

లక్కిరెడ్డిపల్లె : జనవరి 03, ప్రభాత వార్త

తెల్లవారుజాము నుండి ఉదయం 10 గంటల వరకు పొగ మంచు పూర్తిగా కప్పేయడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రయాణానికి ఇబ్బందులు తప్పలేదు. మూడు రోజులుగా చలి తీవ్రత అధికంగా ఉండడంతో పాటు శుక్రవారం పూర్తిస్థాయిలో పొగ మంచు కప్పేయడంతో చలి తీవ్రత మరింత పెరిగిపోయినట్లు అయింది. ఈ పొగ మంచు అటు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. పొగ మంచుతో పూత దశలో ఉన్న కంది అలసంద పెసర మామిడి వంటి పంటలకు పొగ మంచు రోగాలను తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొన్నధని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పొగ మంచు పూతను పూర్తిగా దెబ్బతీస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

